నేను తీసుకున్న ఆ నిర్ణయం నా జీవితాన్ని ఎలాంటి మలుపులు తిప్పగలదో నాకైతే తెలియదుగానీ అమ్మ కోసం నేను చేసిన ఆ పనిని మనసున్న మనుషులెవరైనా హర్షిస్తారనే ఆశిస్తున్నాను. కొంతమంది మనుషుల ఆలోచనలు ఎంత క్రూరంగా, ఎంత ఘోరంగా వుంటాయో తలచుకుంటే అలాంటి మనుషుల మధ్య నేనెందుకు బ్రతుకుతున్నానా ఎందుకు బ్రతకాల్సి వచ్చిందా అని బాధ కలగక మానదు.

# అమ్మకోసం

మహర్షి

ఇదంతా ఎవరి గురించో అయితే నేనింతగా వ్యధ చెందాల్సిన అవసరం కూడా లేదు. స్వయంగా నా భర్తే మానవత్వంలేని మనిషిగా ప్రవర్తిస్తుంటే ఆ బాధ ఎవరితో చెప్పుకోను?

ఆరునెలలక్రితం నాన్న చనిపోయాడని టెలిగ్రామ్ రావడంతో నాన్నను చూడడంకోసం ఆఘమేఘాలమీద బయలుదేరి వెళ్లాను. నేవెళ్లేసరికి అమ్మ నాన్న మంచం ప్రక్కనే శోకదేవతలా కూర్చుని వుంది. నన్ను చూడడంతోనే ఒక్క ఉదుటున లేచి వచ్చి నన్ను కౌగలించుకుని బావురుమంది.

ఆ దుఃఖం ఎలాంటిదో అనుభవంలోకొచ్చినప్పుడే అర్థమవుతుంది కాని మాటల్లో చెప్పలేనిది. అమ్మను ఎలా ఓదార్చాలో కూడా తెలియని స్థితి. చాలా భయంకరమైన స్థితి. నాకైతే కన్నీటికి అతీతమైన స్థితిలా వుంది అది.

అతి కష్టంమీద నాన్న మొహం మీద కప్పి వుంచిన గుడ్డను తప్పించి నాన్న మొహంవైపు చూసాను. జీవంలేని మొహంలో ప్రశాంతత కనిపిస్తుంది.

మరణం తర్వాతేగదా మనిషికి నిజమైన ప్రశాంతత.

దహన సంస్కారాలకు ఏర్పాట్లు జరుగుతుండగా అప్పుడొచ్చింది కాకినాడ నుంచి అక్క వైశాలి.

మేమిద్దరమే అమ్మకు సంతానం. మగపిల్లలులేరు. అందుకే ఆ తర్వాత వారంరోజులకు అమ్మ ఎక్కడ వుండాలన్నది మా మధ్య చర్చకు వచ్చింది.

అక్క నన్ను ప్రక్క గదిలోకి పిలిచి తన బాధను వెళ్లగక్కింది.

''అమ్మకు మగపిల్లలు లేరు కాబట్టి మనమే అమ్మను చూడాలి. నువ్వు చిన్నదానివే అయినా చదువుకున్న దానివి. పైగా ఉద్యోగం చేస్తున్నావు. అమ్మను నీతోపాటు తీసుకువెళితే ఏ సమస్యా వుండదు. అలాకాకుండా అమ్మను నాతోపాటు తీసుకువెళితే నా అత్తమామలు అదోరకంగా చూస్తారు. వాళ్ల ముళ్లలాంటి చూపుల్ని, సూటిపోటీ మాటల్ని తట్టుకోవడం చాలా కష్టం''

ఆ తరువాత చెప్పడం కొంచెం ఆపి మళ్లీ అంది అక్క.

''నీకూ్కడా అత్తమామలు వున్నారుకానీ నీ పరిస్థితి వేరు. నువ్వు తెచ్చే జీతాన్ని చూసి నిన్నేమీ అనలేరు. బాగా ఆలోచించి ఏ విషయమూ చెప్పు''

నాకైతే అక్క చెప్పినదాంట్లో అబద్ధమేమీలేదని అనిపించింది. పైగా ఒక తల్లికి ఇద్దరు కూతుళ్లు భారం కానప్పుడు ఒక కూతురికి ఒక తల్లి ఎలా భారమవుతుంది? ఒకవేళ అమ్మ భారంగా అనిపిస్తే అంతకన్నా హేయమైన విషయం మరొకటి వుంటుందా? అందుకే అమ్మను నాతోపాటు తీసుకెళ్లడానికే నిశ్చయించుకున్నాను.

★★★

అమ్మ నాతో రావడం నా భర్తకేమాత్రం ఇష్టంలేదు. ఒక్క నా భర్తకే కాదు ఆ ఇంట్లో ఎవరికీ ఇష్టంలేదు.

ఆ తర్వాత వాళ్ల అయిష్టత మాటల్లో చేతల్లో

## కథ వెనుక కథ



మహర్షి అనేది నా కలం పేరు. 'మనిషి సృష్టించిన వాటిలోకెల్లా అద్భుతమైనది పుస్తకాలు మాత్రమే' అని చెప్పిన ఓ మహానుభావుడి సూక్తివల్ల ఇన్స్పిరేషన్ పొంది వ్రాయడం మొదలుపెట్టాను.

ఈ కథ వ్రాయడం వెనుకగల ఇన్స్పిరేషన్ మాత్రం ఆమధ్య నేను విజయవాడలో వుండగా జరిగిన ఓ సంఘటన.

మా ప్రక్కింట్లో ఓ భార్యాభర్తల జంట వుండేది. ఒకరోజు ఈ కథలోలాగే ఆమె తన తల్లిని ఇంటికి తీసుకొచ్చింది. అది ఆమె భర్తకు ఇష్టంలేదు. చివరకు ఏం జరిగిందో ఏమోకానీ ఒకరోజు ఆమె తల్లి ఇక ఆ ఇంట్లో కనిపించలేదు.

అలా కాకుండా ఇలా జరిగితే బాగుంటుంది అన్న ఆలోచనకు అక్షరరూపమే ఈ కథ. చదవండి మీకే తెలుస్తుంది.

ఈ కథ ఇంత త్వరగా పూర్తి కావడానికి ఆంధ్రభూమిలో వచ్చిన 'కథ వెనుక కథ' ప్రకటనే కారణం. మరోసారి ఎడిటర్ కనకాంబరరాజుగారికి కృతజ్ఞతలు.

-మహర్షి
కేరాఫ్ షేక్ లతీఫ్
తులశీరామ్ హాల్ ప్రక్కన
ఒంగోలు-523001.



కనిపించేది. అలాగే ఆరునెలలు గడిచాయి.

చివరకు వాళ్లమ్మగారు ఏం చెప్పారో యేమోకానీ ఒకరోజు నా భర్తే డైరెక్టుగా అన్నాడు.

''మీ అమ్మ మన దగ్గర వుండడమేమిటి? ఆమెకు మరో కూతురుందిగా? అందులోను పెద్ద కూతురు. ఆమె దగ్గర వుండాలిగానీ''

ఆ మాటలతో నేను నిర్ఘాంతపోయాను. మెదడంతా మొద్దుబారినట్టుగా అనిపించింది. మనుష్యుల మధ్య వుండే అనుబంధాల మీద నాకు అపారమైన నమ్మకం. ఇప్పుడు నా భర్త ఆ నమ్మకం మీదే దెబ్బ కొట్టాడు. ఎలాగో ఒకలా గొంతు పెగుల్చుకుని అన్నాను.

''నీ తల్లిదండ్రులు మన దగ్గర వుండగా లేనిది నా ఒక్క తల్లి మాత్రం నీకు భారంగా అనిపిస్తుందా?''

ఆ మాటలతో నన్ను పిచ్చిదానివైపు చూసినట్లు చూసాడు నా భర్త. నువ్వూ నేనూ ఇద్దరం ఒకటేనా అన్నట్టుగా వుంది ఆ చూపు.

''మాటలు అనవసరం. మీ అమ్మ నా ఇంట్లో వుండడానికి వీల్లేదు. ఏం చేస్తావో ఎలా చేస్తావో నాకైతే తెలియదు. సాయంత్రం నేను ఆఫీసు నుంచి ఇంటికొచ్చేసరికి మీ అమ్మ నా ఇంట్లో కనిపించకూడదు. దట్సాల్''

ఆ మాటలు ఏదో ఆజ్ఞాపిస్తున్నట్టుగా వున్నాయి. నేను కూడా మొండి పట్టుదలగా అన్నాను.

''అమ్మను దూరం చేసుకోవడం నాకిష్టంలేదు''

''అయితే విడాకులు తీసుకుని నువ్వు కూడా ఈ ఇంటి నుంచి వెళ్లిపోవాల్సి వస్తుంది. బాగా ఆలోచించుకో. నీకు నేను కావాలో నీ తల్లి కావాలో''

చెప్పి మరో మాటకు అవకాశం ఇవ్వకుండా ఆఫీస్‌కెళ్లిపోయాడు నా భర్త.

నాకెందుకో విపరీతంగా నవ్వు వచ్చింది.

అతనిని నాకిచ్చి పెళ్లి చేయడానికి అమ్మ లక్ష రూపాయలు ఖర్చు పెట్టింది. ఆమెకు పెట్టే పిడికెడు మెతుకులకోసం అతను ఆమె చేసిన పెళ్లినే శాసిస్తున్నాడు.

ఇప్పటివరకు నాకు ఈ వివాహబంధం మీద ఏదైనా గౌరవం అనేది వుంటే అది నా భర్త మాటలతో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది.

ఇప్పుడు రెండు నిర్ణయాలు నాకోసం వేచి వున్నాయి. ఒకటి నా భర్త చెప్పినట్టుగా అమ్మను దూరం చేసుకుని అతనితో కలసి కాపురం చేయడం, రెండవది అతనితో తెగతెంపులు చేసుకుని అమ్మను తీసుకుని అమ్మతోపాటు వెళ్లిపోవడం.

నేనిలాంటి ఆలోచనలో సతమతమవుతుండగానే మా భార్యాభర్తల మధ్య జరిగిన గొడవను గోడచాటుగా విన్నట్టుంది మౌనంగా నాముందుకొచ్చింది అమ్మ.

''చూడమ్మా! నావలన నీ కాపురంలో కలతలు రావడం నాకిష్టంలేదు. కన్నతల్లికోసం కన్నకూతురు తన కాపురాన్ని చేచేతులారా నాశనం చేసుకుందంటే అంతకుమించి ఆ కన్నతల్లికి వేరే అవమానం ఏముంటుంది? వద్దమ్మా! నా కోసం నువ్వింత సాహసం చేయకు. నీ భర్త చెప్పినట్టుగా నేను అక్క దగ్గరకెళ్లి అక్కడే నా బ్రతుకేదో నేను బ్రతుకుతాను''



అమ్మ ఆవేదన గురించి నాకు తెలుసు. నా గురించే అమ్మకు తెలియదు. నా మనసును చ వేటంతటి గొప్ప తెలివితేటలు అమ్మకులేవు.

తను చదువుకోలేదుకాబట్టి తన కూతురు చదువుకోవాలనుకున్నదేగానీ ఆ చదు వువల్ల తన కూతురు ఎంతగా ఎదిగిపోయిం అర్థం చేసుకోలేని అమ్మ ఆమె.

అలాంటి అమ్మను కేవలం భర్త కో దూరం చేసుకుంటానా? ఒకవేళ అలా చేసు ంటే నేను చేసిన ఆ మహాపరాధాన్ని అమ్మ క్షమించ గలదేమోగానీ ఆ దేవుడు క్షమి చగలడా? అందులోను ఈ విశాల ప్రపంచ లో ఒక్క మనిషిని మరో మనిషి శాసించడ జరిగితే అంతకంటే ఘోరమైన విషయం రొకటుంటుందా?

అందుకే అమ్మవైపు జాలిగా చూస్తూ న్నాను.

''ఒకవేళ అక్క భర్త నా భర్తలాగానే ను ఇంటి నుంచి వెళ్లగొట్టాలని చూస్తే అప్పుడే చేస్తావు? అప్పుడు ఏ అనాథాశ్రమాని వెళ్లి దిక్కూమొక్కూలేని అనాథలా బ్రతుకు నంటావు. అంతేగా? నేను బ్రతికుండగా కా ఖర్మ పట్టనివ్వనమ్మా. నువ్వు నా దగ్గరుండ ం వల్ల నా భర్త నానుంచి దూరమవుతాడేమోగానీ జీవితం నా నుంచి దూరంకాదు.

నువ్వు కేవలం నా కన్నతల్లివన్న ఉద్దే ంతో నేనీ నిర్ణయం తీసుకోవడంలేదు. ను ్వ నాకు జన్మనిచ్చావు. పెంచి, పోషించి, చదివిం నన్ను ఒక మనిషిగా తీర్చిదిద్దావు. ఆ రుణం తీర ్కోవాల్సిన బాధ్యత నాకుంది.

నా భర్తతో కలిసి బ్రతకడంలో వున్న ఆనందం కోసం నా బాధ్యతల్ని విస్మరించలేను.

భర్తదేముందమ్మా! దారినపోయే ామకుడ్ని పిలిచి అతనిచేత తాళి కట్టించుకున్న ురుక్షణం నుంచే అతను భర్తవుతాడు.

బంధం అనేది చాలా చిన్న విష ం. అది మనుషుల మధ్య అయాచితంగా ఏర్ప డుతుంది. రుణం తీర్చుకోడం అనేది చాలా పెద్ద విషయం. అది ఒక్కరోజుతో, ఒక్కసారితో తీరేది కాదు.

నా భర్త కోసం నిన్ను దూరం చేసుకో లేనమ్మా. మనం ఈ ఇంటినుంచి వెళ్లిపోదాం.

ఈ ప్రపంచంలో నేను బ్రతకడా కి నిన్ను పోషించుక వడానికి నువ్వు చేసిన పెళ్లి సహాయప కపోయినా నువ్వు చదివించిన చదువు చాలు. పద మ్మా వెళ్లిపోదాం''

★★★

''శ్రీనివా స్

నువ్వు ఆఫీస్‌కెళ్లే ముందు సాయంత్రం నేనింటికొ ్చేసరికి నా కన్నతల్లి నీ ఇంట్లో వుండకూడ దని హెచ్చరించావు. నా తల్లి మాత్రమే కాదు. ఇ ప్పుడు నేను కూడా నీ ఇంటిలో వుండకూడ దని నిర్ణయించుకున్నాను.

ఒక మం చి కూతురు అనిపించుకోని ఆడది ఒక మంచి భార్య అని మాత్రం ఎలా అనిపించుక ుంటుందో నువ్వే ఆలోచించు.

బంధాలన్నింటిలోనూ భార్యాభర్తల బంధం గొప్పది అంటారు. మరి మనిద్దరి మధ్య ఆ బంధం ఏది? నీ తల్లిదండ్రుల్ని నేను ఆదరించినప్పుడు నా తల్లిని నువ్వు ఆదరించకపోవడం? ఇదేనా బంధం అంటే?

నీ తల్లిదండ్రుల మీద నీకెంత ప్రేమ వుంటుందో నా కన్నతల్లి మీద నాకూఅంతే ప్రేమ వుంటుంది అన్న చిన్న విషయం కూడా తెలుసుకోకుండా నా కన్నతల్లిని ఇంటి నుంచి పంపించివెయ్యి అని విచక్షణారహితంగా నువ్వు మాట్లాడితే నాకెలా వుంటుందో ఒక్కసారి ఆలోచించు.

పైగా నువ్వు ఉద్యోగం చేస్తున్నావు. నేనూ ఉద్యోగం చేస్తున్నాను. ఇక్కడ ఉద్యోగం అన్నది చాలా చిన్న విషయం. వృద్ధాప్యంలో ఒక మనిషిని అందుల్లోను కన్నతల్లిని ఆదరించడానికి ఉద్యోగమే చేయాలా?

పాతికేళ్ల క్రితం నాకు జన్మనిచ్చి ఆమె నా కన్నతల్లయింది. అయిదేళ్లక్రితం నా మెళ్లో మూడుముళ్లు వేసి నువ్వు నా భర్తవయ్యావు. మధ్యలో నా జీవితంలోకి ప్రవేశించిన నీకోసం నా కన్నతల్లిని దూరం చేసుకోవాల్సిన అవసరం నాకు లేదు.

అందుకే నా కన్నతల్లితోపాటు నేనూ ఈ ఇంట్లోంచి వెళ్లిపోతున్నాను. నువ్వు నిరభ్యంతరంగా మరో వివాహం చేసుకో.

మరి విడాకులంటావా?

రెండు హృదయాల్ని కలిపి వుంచేది వివాహబంధం అనుకోవడం ఎంత అమాయకత్వమో, ఇద్దరు మనుష్యుల్ని వేరు చేసేది విడాకులు అనుకోవడం అంతే అమాయకత్వమవుతుంది.

ఒక కాగితం ముక్క మీద చెరో సంతకం చేసి విడాకులు తీసుకున్నాం అనుకున్నంత మాత్రాన భార్యాభర్తల బంధం తెగిపోతుందా?

వేదమంత్రాల మధ్య అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకుని భార్యాభర్తలైనంత మాత్రాన కలకాలం కలిసి జీవించగలరా?

దేనికైనా హృదయం ముఖ్యం. ఆ హృదయంలేని నీతో ఏ విషయమైనా వ్యర్థమే.

గుడ్‌బై!

-శాంతి

★

## సాధింపు


''ప్ర మనిషి జీవితంలో ఏదో ఒక సాధించి తీరాలి. మీరు ఇప్పు ి వరకు సాధించిం దేమి టి?'' అడిగాడు విలేకరి లా యిని.

''సా ధించింది కొంతే. సాధించా ల్సింది చాలా వుంది'' అం ది ఆమె.

''ఏ ంటి?''

''కో డల్ని''

-లకనం మూర్తి (కాకినాడ)



## రివర్స్ ఎటాక్

ఈ ధ్యనే షూటింగ్ జరుపుకున్న చి ం 'శ్రీకారం'లో హీరా చిం పులేసింది. హీరా మరో మంచి తా అయితే కేవలం తను ఓ తమిళ న డి కోసం కొంత కాలం త్యాగం చే వలసి వచ్చి పేరూ డబ్బూ రెం ూ కోల్పోయింది. మళ్లీ ఆ రెం టినీ సంపాదించేందుకు హీరా 'శ్రీకారం'తో శ్రీకారం చుట్టింది. ఏదీ దాచుకోకుండా నటించేందుకు సిద్ధ డుతోంది. శుభం!

-క్రిటిక్



